# కుమారుని యొక్క శోధనలు

ఎడ్డీ క్లోయర్

మన ప్రభువు యొక్క బాప్తిస్మాన్ని వెంటనంటిన సంఘటనలు మనలను ఆశ్చర్య పరుస్తాయి. ఆయన వెంటనే బోధించే పరిచర్యలో ప్రవేశించునట్లు చదవాలని మనం ఆశిస్తాం, కాని అది అలా సంభవించలేదు. దానికి బదులు, ఆయన నజరేతులో ఎరుగబడిన దానికంటె ఎక్కువగా ఆయన ఏకాంతంగాను, ఒంటరితనంగాను ఉండడానికి ఆరంభించాడు. అరణ్యం ఆయనకు యిల్లుగా మారిపోయింది, ఆయనకు అడవి జంతువులు సహచరులయ్యాయి (మార్కు 1:12, 13). ఈ ఏకాంత సమయంలోనికే ఘోరమైన యుద్ధము, ఆత్మసంబంధమైన సంఘర్షణ, – సాతాను ప్రభువును శోధించడంతో, పరలోకము, భూమి ఢీకొనడం తటస్థించింది.

ప్రభువు యొక్క శోధనలు "పరీక్షల"ని మేలుగా సూచింపబడ్డాయి. ఎందుకంటే, అపవాదియొక్క ఆహ్వానాన్ని అంగీకరించినందున కలిగే దురాశలు శోధనలలో చేర్చ బడతాయి (యాకోబు 1:10–12). ప్రభువైన యేసు అలాటి ఆశను ప్రదర్శించకపోయినా, ఆయన శోధనలు ఆయన మానవత్వం యొక్క స్పష్టమైన చిత్రాన్ని మనకు యిస్తాయి. బైబిల్లో శోధనలను గూర్చి మూడు చోట్ల ఆత్మ వివరణలను ఇచ్చాడు (మత్తయి 4:1–11; లూకా 4:2–13; మార్కు 1:12, 13).[1] మార్కులోని సమాచారం ఎంత క్లుప్తమైనదంటే, అది శోధనలను ప్రస్తావించిందే గాని, వాటి వివరణ కాదు. కాని యేదు అడవి జంతువుల మధ్య నివసించినట్లు మార్కు మాత్రమే సూచించాడు. తన జీవిత కాలంలో యేసు అనేక మార్లు శోధింపబడ్డాడు, కాని సాతాను ప్రత్యేకమైన ఈ సమయంలో యేసుచేత పాపం చేయించడానికి చాలా శ్రమపడ్డాడు. ఆయన ఉపవాసమున్న ఆ నలువది దినాలు శోధింపబడియుండవచ్చు కాని, అప్పుడు చివరి గడియలలో అత్యంతమైన కఠినమైన పరీక్షలు వచ్చియుండవచ్చు.[2]

ఈ శోధన యొక్క అనుభవం ఆయన బాప్తిస్మం పొందిన వెంటనే తటస్థించింది. మార్కు 1:12 యిలా అంటుంది, "వెంటనే పరిశుద్ధాత్మ ఆయనను అరణ్యములోనికి త్రోసికొనిపోయెను." అరణ్యంలోనికి[3] వెళ్లిన ప్రారంభ కార్యం దైవికమైనదే, సాతాను సంబంధమైనది కాదు. "యొర్దానునొద్ద పరలోకపు ఆమోదం తరువాత నరకం యొక్క వ్యతిరేకత వచ్చింది; పావురం తరువాత అపవాది వచ్చాడు"[4] అలాగే, క్రీస్తులోనికి బాప్తిస్మం పొందిన నూతన క్రైస్తవుడు శోధనను ఎదుర్కొనడానికి సిద్ధపడియుండాలి. నాస్తికుడు అనుభవించని కష్టాలను క్రైస్తవుడు ఎదుర్కొంటాడు.

"అపవాది ప్రతి శోధనను ముగించి, కొంతకాలము ఆయనను విడిచిపోయెను" అని లూకా 4:13 అంటుంది. ఈ శోధనల అనంతరం శోధకునినుండి ప్రభువైన యేసు

కొంత విశ్రాంతి పొందినట్టు ఈ లేఖన భాగం గుప్తం చేస్తుంది. ఇతర సమయాల్లో ఆయనను శోధించడానికి గాను అపవాది తిరిగి వచ్చినట్టును ఈ లేఖనం గుప్తం చేస్తుంది.

**ప్రభువైన యేసు ఎందుకు శోధింపబడ్డాడు?** యేసు ఈ లోకానికి అవతరించి, మానవుడుగా శోధింపబడాలని దేవుని సంకల్పమైయుంది. యేసు శోధింపబడడానికి లేఖనాలు రెండు ప్రాథమికమైన కారణాలను యిచ్చాయి.

మొదటిది, మన పోరాటంలో మనతో సంపూర్ణంగా సహానుభవంగలవాడై దయగా మనపట్ల ఆలోచించగలగడానికి (హెబ్రీ. 4:15; 2:15-18). సకల తరములలోని స్త్రీ పురుషులు అనుభవించిన సమస్త శోధనలలో ఆయన పాలివాడైయున్నాడని దాని భావమా? వాస్తవంగా, ఆయన చేయలేదు గాని, సూత్రాన్ని బట్టి మనం ఎదుర్కొనే ప్రతి విధమైన శోధనను ఆయన ఎదుర్కొన్నాడు. మానవ స్వభావాన్నంతటిని అది చేరునంతగా పూర్ణమైన శక్తితో ఆయన మీద శోధన విరుచుకు పడింది. శోధనకు ఆయన ఎన్నడును లోబడని కారణాన, దాని సంపూర్ణ శక్తిని ఆయన అనుభవించాడు. పరుగు పందెంలో నీవు ఎన్నడూ ఓడిపోనివాడవనుకో, సాటివారితో ఆ పరుగును ముగించేటప్పుడు, దాని ఒత్తిడిని నీవు అనుభవిస్తావు. మాటిమాటికి ఓడిపోయేవానికి మరొక ఓటమి అంత పట్టింపుగా ఉండదు. ఏదియెలాగున్నా, ఎన్నడూ ఓడిపోనివాడైతే ఓడిపోవడం అనేది ఆలోచించలేనిదిగా భావిస్తాడు.

ఆవరించియున్న పరిస్థితులు శోధనా సందర్భాలు మారుతూ ఉండవచ్చు, కాని అన్ని తరాల్లో స్త్రీ పురుషులందరికిని ప్రధానంగా ఒకే విధంగా ఉంటాయి. శోధనలేవైనా అవన్నీ మూడే మూడు మార్గాల గుండా వస్తాయి: ఆకలి - శరీరాశ; లోభము - నేత్రాశ; దురాశ - జీవపు డంభము. మిగిలిన శోధనలన్నియు వీటి మారు రూపాలే. అంటే, తన మానవత్వంలోని ప్రతి భాగమందు ప్రభువు మనలాగే శోధింపబడ్డాడు.[5]

పరిపూర్ణమైన రక్షకుడైయుండడానికి కూడా ఆయన శోధింపబడ్డాడు (హెబ్రీ. 5:8, 9; 2:10).[6] తన శీలముయొక్క పరీక్షగా, ఆయన తన నిమిత్తము కూడా శోధింపబడ్డాడు (హెబ్రీ. 5:7-9). కనికరమును నమ్మకముగల ప్రధానయాజకుడయ్యేలా ఆయన మనకొరకు శోధింపబడ్డాడు (హెబ్రీ. 4:15, 16) మరియు ఆయన మనకు మాదిరియై ఉండడానికి శోధింపబడ్డాడు.

**క్రీస్తు యొక్క శోధనలయందు మహత్తరమైన సత్యముంది.** మొదటిది, పాపము, అపవాది[7] వాస్తవములైయున్నట్టు అవి ముందుగా ఊహిస్తాయి. సాతాను అనేవాడు కేవలం ఒక శక్తి కాదు. అతడు నీ ఆత్మను నశింపజేయ చూచే ఒక వ్యక్తి. "సాతాను" అనే దానికి మార్కు ఉపయోగించిన హెబ్రీ పదాన్ని "అపవాది"యని మత్తయి, లూకాలచే తర్జుమా చేయబడింది. అంటే, "నేరము మోపువాడు, అపవాది" అని భావం.

రెండవది, యేసు సంపూర్ణంగా నరుడైయుండినట్లు అవి గుప్తం చేస్తాయి. ఆయన పాపము చేయజాలనివాడైయుంటే, అపవాది ఆయనను ఎందుకు శోధించాలి? ఆయన పాపము చేసియుండేవాడేయని ఆయన శోధనలు గుప్తం చేస్తున్నాయి.[8]

మూడవది, పాపం చేయించేలా వచ్చే శోధనలు పాపం కాదని అవి బయలు పరచుతున్నాయి. శోధనలు రాకుండా మనం చేయలేం, "పక్షులు నా తలకుపైగా

ఎగురకుండ చేయలేను, కాని నా వెంట్రుకలలో గూళ్లుపెట్టకుండ నేను చేయగలను" అని మార్టిన్ లూథర్ అన్నాడు.

## అద్భుతంవలన జయించడం - మనిషిగా జయించడం

భౌతికమైన ఆకలి అనే భౌతికమైన పరిధిలో యేసు మొదటిగా శోధింపబడ్డాడు. "ఆకలి" అనేది ఎదో ఒక దానిని అనుభవించాలనే కోరిక.[9] దీనిని యోహాను, "శరీరాశ" అని పిలిచాడు (1 యోహాను 2:16).

> నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా, ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి - "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను." అందుకాయన, "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును అని వ్రాయబడి యున్నదనెను" (మత్తయి 4:2-4).

**మొదటి శోధనకు సంబంధించిన పరిస్థితులేవి?** "మానవ కనికరము అందుబాటులో లేని ఏకాంతమైన చోటు మొదటి యుద్ధ భూమిగా ఎన్నిక చేయబడింది. అది పాత యుద్ధ భూమియే. అనేక మంది ఇశ్రాయేలీయులు, మోషేతోపాటు, అరణ్యంలో ఓటమినే సంధించారు" అని ఒకడన్నాడు.

"పాపము చేయడం ద్వారా మొదటి ఆదాము తోటను అరణ్యంగా మార్చాడు, కాని రెండవ ఆదామైతే పాపముతో పోరాడి అరణ్యాన్నే తోటగా మార్చాడు" అని మరొకడన్నాడు.

మొదటి శోధనతో అపవాది ప్రభువును ఎదుర్కొన్నప్పుడు ఆయన భౌతికంగా బలహీనుడైయున్నాడు. ఆయన నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసమున్నాడు. మన బలహీనమైన సమయాల్లోనే అపవాది మనలను కొడుతూ ఉంటాడు.

**రాళ్లు రొట్టెలగునట్లు చేసికొనడంలో ఉన్న కీడేమి?** ప్రకృతి సిద్ధమైన ఒక అవసరం తీర్చబడడానికి ప్రకృతి విరుద్ధమైన ఒక కార్యంతో తీర్చుకోమని అపవాది ప్రభువైన యేసును అడుగుతున్నాడు. క్రమబద్ధమైన ఆకలిని అక్రమమైన పద్ధతిలో తీర్చుకోమని వాడు యేసును అడుగుతున్నాడు. యేసు భోజనం యొక్క అవసరంలో ఉన్నమాట వాస్తవమే. భోజనం త్వరగా వచ్చే మార్గాన్ని అపవాది తెలియజేస్తున్నాడు.

"అట్టి సలహాలో ఉన్న తంటా లేక కీడు ఏమి?" అని నీవు అడుగవచ్చు. ఈ విధంగా యేసు తన ఆకలిని తీర్చుకొని ఉండియున్నట్టయితే, సహజమైన అవసరమును అద్భుతమైన రీతిని తీర్చుకున్నట్టి దోషాన్ని ఆయన భరించియుండేవాడే. అద్భుత కార్యాల ఉద్దేశం అది కానే కాదు (యోహాను 20:31). తన శరీరంలోని ముల్లును తొలగించు కొనడానికి పౌలు అద్భుత శక్తిని వినియోగించుకోలేదు (2 కొరింథీ. 12:7). ఎపఫ్రొదితు సహితము అద్భుత శక్తులవలన తనను తాను స్వస్థపరచుకోలేదు (ఫిలిప్పీ. 2:25-27). త్రోఫీము అద్భుతములవలన సహజమైన దానిని జయించలేదు (2 తిమోతి 4:20). మానవ శోధనను జయించడానికి ప్రభువు దైవికమైన శక్తులను ఉపయోగించుకోలేదు, యేసు తన్ను తాను తగ్గించుకొని నరమాత్రుడయ్యాడు, నిజంగాను, సంపూర్ణంగాను

ఆయన నరుడయ్యాడు (ఫిలిప్పీ. 2:5-7). మానవ స్థాయిలోనే ఆయన శోధనను ఎదుర్కొన్నాడు. సిలువపై, ఆయన పాపము కొరకు మృతిపొందాడు. ఆయన అద్భుతాన్ని బట్టి బాధను తొలగించుకొనలేదు. తన ఆకలి బాధను అద్భుతంవలన జయించి ఉన్నట్టయితే, ఆయన తన అనుచరులను నిరుత్సాహపరచేవాడే, ఎందుకంటే, వారు తమ సమస్యలను అద్భుతాలు లేకుండ నిర్వహించుకోవాలి గనుక.

న్యాయసమ్మతమైన అవసరాలను న్యాయసమ్మతం కాని విధానాల్లో సంతృప్తి పరచుకొనడానికి ప్రయత్నించే వారిచే నిరాశ, హృదయ వేదన, రెట్టింపవుతుందని తలవడం సహజం.

ఈ శోధన యొక్క గురి మానవ శరీరం. ఎవరెట్ ఎఫ్. హారిసన్ యిలా అన్నాడు,

> రాబోయే దినాల్లో తన అనుచరులనుండి శిష్యత్వపు షరత్తులుగా కఠినమైన డిమాండ్స్ యేసు చేయనైయున్నాడు. ఆ డిమాండ్స్‌లో ప్రాథమికమైనది తమ్మును తాము ఉపేక్షించుకోవాలి అనేది. శోధన యొక్క అనుభవంనుండి నేరుగా కావాలని కోరింది ఆయన ప్రతిపాదనలోని పరిపక్వతయే. తన్ను వెంబడింపజూచే వారిలో తిరిగి ఫలింప జేయవలసిన విధానాన్ని ప్రభువు స్థాపించాడు. తన స్వాధీనంలో ఉన్న శక్తులద్వారా తన కొరకు ఆయన ఆహారము సిద్ధపరచుకొన గోరినట్లయితే, శోధనకు లోబడి యుండేవాడే, వారి ముఖపు చెమటను కార్చి ఆహారం సంపాదించుకోవలసి వచ్చిన ప్రశ్న తన శిష్యులకు లేకుండపోయేదే. స్వార్థరహితమైన ప్రదర్శన యివ్వడానికి వేరుగా, "నా యొద్ద నేర్చుకొనుడి" అనేది తన అనుచరులకు అర్థం ఉండేదే.[10]

**యేసు ఈ శోధనను ఎలా జయించాడు?** "దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముచేత ప్రభువు అపవాదితో యుద్ధం చేశాడు" (ఎఫెసీ. 6:17). మన ప్రభువు అపవాదికి ద్వితీయో. 8:3ను కోట్ చేశాడు. మనుష్యుడు "రొట్టెవలన" మాత్రమే జీవించడని తెలిసింది. రొట్టె మాత్రమే అక్కరయైయున్నట్టయితే, రాళ్లను రొట్టెలుగా చేసికొనడం ప్రభువుకు న్యాయమైయుండేదే. "రొట్టె" మాత్రమే ఆయన ప్రధాన ఆలోచన కాదు. తండ్రియొక్క చిత్తం జరిగించడమే ఆయన ప్రధాన కర్తవ్యం. ఆయన చిత్తం జరిగించడంలో కేవలం నరుడుగా జీవించి నరుడుగానే సాతానును ఎదిరించడమైయుంది.

## దేవునియందు నమ్మికయుంచడంచే జయించడం - దేవుని శోధించడంచే జయించడం

యేసు శోధింపబడిన రెండవ పరిధి అత్యాశ; సాధించాలనే కోర్కె.[11] దీనిని "జీవపు డంభమని," యోహాను పిలిచాడు (1 యోహాను 2:16).

> అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసికొనిపోయి, దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము ఆయన నిన్ను గూర్చి తన దూతల కాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు అని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను. అందుకు యేసు ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని మరియొక చోట

వ్రాయబడియున్నదని వానితో చెప్పెను (మత్తయి 4:5-7).

రెండవ శోధనయొక్క పరిస్థితులేవి?[12] యెరూషలేము పట్టణములో దేవాలయపు శిఖరము సెట్టింగ్. "శిఖరము" అనేది "రెక్క" అయ్యుండవచ్చు. రెండువందల అడుగుల దిగువ భాగమందున్న కిద్రోను లోయవైపు దక్షిణ భాగంగా అది ఉంటుంది. ఈ లోయలోనికి దుమకాలని సాతాను యేసును అడిగాడు; అలా దుమికి తండ్రి వాగ్దానాన్ని క్లెయిమ్ చేయమని చెప్పాడు. ఆయనను కాపాడడానికి ఆకాశ సంబంధమైన పారాచ్యూటును దేవుడు అనుగ్రహిస్తాడని, కీర్తన 91:11ను కోట్‌చేసి అపవాది ఆయనతో వాదిస్తాడు.

ప్రభువు కొరకు రెండు ప్రాముఖ్యమైన ఆకర్షణలు ఈ శోధనలో ఉన్నాయి: తన తండ్రి యొక్క వాగ్దానాన్ని రుజువు చేయడానికి, మరియు జనుల మధ్య తక్షణమైన ప్రఖ్యాతి సంపాందించడం. ఒకే దెబ్బతో జాతీయ విశ్వాసాన్ని చూరగొని ఒక వింతైన దృశ్యాన్ని సృష్టించమని ప్రభువు అడుగబడ్డాడు. అది ఒక మానసికమైన ఆత్మసంబంధమైన శోధన.

**దేవాలయపు శిఖరంనుండి దూకడంలో హాని ఏముంది?** జె. డబ్ల్యు. మెక్‌గార్వే యిలా అన్నాడు,

> యేసు తానే క్రిందికి దూకియుంటే, తన కుమారత్వాన్ని రుజువు చేసికొనడానికి ఒక అవసరంలేని అద్భుతం చేయమని ఆయన తన తండ్రిని డిమాండ్ చేసినట్టే, మరియు దానిని బట్టి దేవుని ప్రేమకు ఆయన పరీక్ష పెట్టినట్టే, దేవుని ఆజ్ఞ లేకుండ ఎవరైనా తమ్మును తాము యిబ్బంది పరచుకున్నా, లేక బాధ్యతకు పిలుపు యివ్వబడినా, ఆయన ప్రేమను శోధించినవారమౌతాము.[13]

సాతాను లేఖనాన్ని కోట్ చేశాడు, అయితే వాడు దానిని సరిగా ప్రయోగించలేదు. దేవుడు ఏ సంగతి చెప్పలేదో ఆయన వాక్యంచే ఆ సంగతిని వాడు చెప్పజూచాడు. సాతాను మనస్సు నిండా లేఖనాలు ఉన్నాయిగాని, వాని హృదయం నిండ పాపముంది. అపవాది బైబిలును ద్వేషిస్తాడు, కాని, తన ఉద్దేశాలను నెరవేర్చుకొంటానికి వాడు దానిని ఉపయోగించుకుంటాడు. లేఖనాన్ని కోట్ చేయడం సులభం, లేఖనాలు నిజంగా ఏమి చెప్పుతున్నాయో తెలిసికొనడం, మరియు వాటి బోధలను అనుసరించడం కష్టం.

**ఈ శోధనను ప్రభువు ఎలా జయించాడు?** ద్వితీయో. 6:16 అనే మరొక లేఖన భాగాన్ని ప్రభువు సూచించాడు. యేసు లేఖనాన్ని లేఖనంచే వివరించాడు. లేఖనాల సంపూర్ణ గ్రహింపు పొందాలంటే, బైబిలు చెప్పిందంతా మనం తీసికోవాలి. పాత నిబంధన యంతటిని యేసు ఒక యూనిట్‌గా చూచాడు: కీర్తనలలోని లేఖన భాగం ద్వితీయోప దేశకాండపు లేఖనంచేత క్వాలిఫై చేయబడింది. పాత నిబంధనను ప్రభువు స్పష్టంగా ఉపయోగించిన దానిని మించి గొప్పదైన ఆమోదం ఏదీ లేదు. ప్రభువైన యేసు కోట్ చేసిన లేఖన భాగం ఇశ్రాయేలీయులు దేవుని శోధించిన దానిలోనుండి తీయబడింది. ఆయన ప్రసన్నతను, వారి అవసరాలు తీర్చడం అనే విషయంలో జనులు సందేహించి ప్రభువును శోధనలో ఉంచారు. నలభై సంవత్సరాల వారి అరణ్య ప్రయాణంలో వారు

దేవుని పదిమారులు శోధించినా, అది మోషేద్వారా వివరంగా వ్రాయబడింది. దానినే ప్రభువు కోట్ చేశాడు.

ప్రభువు తన తండ్రిని శోధించడానికి నిరాకరించాడు. అపవాదిచే ఉల్లేఖించిన లేఖనాలు, నిర్లక్ష్యుడైన, అశ్రద్ధపరుడైన కుమారుణ్ణి తండ్రి కాపాడతాడని వాగ్దానం చేయలేదు. సాతానుచే కోట్ చేయబడిన లేఖన అనర్హతను చూపిస్తూ, ప్రభువు లేఖనానికి సరియైన వర్తింపును సూచించారు.

## రాజీచేత జయించడం - సిలువచేత జయించడం

ప్రభువు యొక్క శోధనలోని మూడవ పరిధి లోభము, సొత్తును సంపాదించాలనే ఆశ.[14] యోహాను దీనిని "నేత్రాశ" అని పిలిచాడు (1 యోహాను 2:16).

> మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి, – నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసినయెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా యేసు వానితో – సాతానా, పొమ్ము – **ప్రభువైన** నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడి యున్నదనెను (మత్తయి 4:8–10).

**ఈ శోధనయొక్క పరిస్థితులేవి?** ప్రభువైన యేసు మిగుల ఎత్తయిన ఒక పర్వతము మీదికి కొనిపోబడ్డాడు. ఎత్తయిన ఆ స్థలంనుండి ఈ లోక రాజ్యములన్నియు ("ఒక్క నిమిషములో" లూకా ప్రకారం) ఆయన చూపింపబడ్డాడు. ఆయన పడి అపవాదికి మ్రొక్కితే ఆ లోక రాజ్యాలన్నీ ఆయనకు యివ్వబడతాయని వాడు అన్నాడు. ఈ లోక రాజ్యాలన్నీ వాని సొంతం కాదు. అవి వాని స్వాధీనంలో ఉన్నాయి. ఈ లోక రాజ్యాలన్నిటిని యేసు చూచినట్టు అక్కడ చెప్పబడలేదు. రాజ్యాలు ఆయనకు చూపింపబడ్డాయని చెప్పబడింది. అపవాది లోక రాజ్యముల వైపు కేవలం చూపిస్తూ వర్ణించి యుంటాడు; అది దర్శన రూపం కావచ్చు. ఈ శోధన ఏదెను తోటలో హవ్వకు కలిగిన శోధనవంటిది కావచ్చు. కోరదగిన ఆ వృక్షఫలమును హవ్వ చూచినట్టు, యేసు ఈ లోక రాజ్యాలను చూచియుండవచ్చు.

**దానివలన ఏ హాని కలిగియుండేది?** మేలు కలుగునట్లు కీడుచేయుమని అపవాది ప్రభువును అడుగుతున్నాడు. "నీవు లోకాన్ని జయించడానికి వచ్చావు. నీవు నాకు కేవలం మ్రొక్కినట్లయితే, నేను నీకు సహాయం చేస్తాను" అన్నట్టు సాతాను అంటున్నాడు. "నీవు పోరాడకుండ ఉండడానికి, లోకాన్ని ఎంత త్వరగా జయించడానికి వీలుందో ఆలోచించు" అన్నట్టుంది. రాజీపడడం ద్వారా ఆత్మ సంబంధమైన తన గమ్యాలను చేరవచ్చునని అపవాది ఆహ్వానిస్తున్నాడు. జె. ఆస్వాల్డ్ శాండర్స్ యిలా అన్నాడు,

> ఈ లోకాధికారము దాని మహిమ అంతయు పొందడానికి యేసు నిజంగా వచ్చినది వాస్తవమే, అయినా తన తండ్రి మార్గంలో తన తండ్రి కాలంలో దాన్ని పొందాలి. తన తండ్రి మార్గంలో సిలువపై ఆయన మరణం చేర్చబడింది … తనతో రాజీకుదుర్చుకుని,

సిలువను తప్పించుకొనే మార్గం మీద సాతాను తన చివరి శోధనను కేంద్రీకరించాడు.[15]

**ఈ శోధనను యేసు ఎలా జయించాడు?** దేవుడు ఆరాధనకు పాత్రుడైన సంగతిని ప్రభువు అపవాదికి గుర్తు చేశాడు (మత్తయి 4:10). ద్వితీయో. 6:13ను కోట్ చేస్తూ ఆయన పాత నిబంధనను తిరిగి వానికి ఎత్తి చూపాడు. లోకాన్ని జయించడంలో సాతాను మార్గం దేవుని మార్గంకంటె భిన్నమైనది. సాతానుతో ప్రభువు చేతులు కలపక ముందు, రాజ్యము ఎలా స్థాపించబడాలో అనేదాని విషయమై ఆత్మ సంబంధమైన సూత్రాలన్నిటిని రాజీ చేయవలసి వచ్చియుండేదే. యేసు ఆత్మసంబంధమైన రాజ్యాన్ని స్థాపించడానికి వచ్చాడు కాని, శరీర సంబంధమైనది కాదు. సాతానుచే సూచింపబడిన పద్ధతిలో, వేగముగా ప్రభువు ఈ లోక రాజ్యాలను వశపరచుకునియుండేవాడే, కాని అలా చేయడం నీతి సత్యములను బలి చేసి వాటిని స్వాధీనం చేసికొనడమై ఉండవచ్చు. తండ్రి చిత్తానికి నమ్మకంగాను, సిలువ మరణం అనుభవించడానికి యిష్టపడడం ద్వారాను ఆయన ఈ లోక రాజ్యాలను సంపాదించబూనాడు.

శోధనపై యేసు విజయంలో, యేసు యొక్క మానవత్వాన్ని స్పష్టంగాను, దోష రహితంగాను, మనం చూస్తాం. ఆయన నిజంగా నరరూపు దాల్చాడు.

---

సూచనలు

[1]క్వారంటానియ అనే పర్వతం మీద ఈ శోధనలు సంభవించినట్టు పారంపర్యం సూచిస్తుంది. యొర్దాను లోయకు పైన 1500 అడుగుల ఎత్తున అది ఉందట. ఆయన బాప్తిస్మం పొందిన స్థలానికి రమారమి 6 నుండి 8 మైళ్లు యొర్దానుకు యెరికోకు పశ్చిమ దిశగా ఉంది, (యొర్దానునుండి తిరిగి వచ్చి అనే లూకా యొక్క ప్రతిపాదనలో ఏకీభవించి … యెరికోనుండి యెరూషలేమునకు ఎక్కి వెళ్లు రోడ్డును రక్తపు ఎక్కుడు అని పిలుస్తారు, ఎందుకంటే, దారి దొంగలచేత అది కూడినదైయుంది. ఈ రోడ్డు గుండా యేసు ఆ పర్వతాన్ని చేరుతారు. దాని ఎత్తు ఎక్కువ గౌరవాన్ని సంపాదించుకుంది, పడమర దిశగా యెరూషలేము, తూర్పున యొర్దాను లోయ, మోయాబు మైదానాలవరకు, ఉత్తరాన హెర్మోనువరకు వ్యాపించింది. రహదారులు బాగా కన్పిస్తూ, లోక రాజ్యాలన్నిటి లోనికి అవి వెళ్లతాయి. (J. W. Shepard, *The Christ of the Gospels* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1939], 73. [2]ఆ నలువది దినాల కాలంలో అపవాది ఆయన పరిశుద్ధమైన అంతరంగం మీద చేసిన శోధనలకు యివి కేవలం నమూనాలేయని జె. ఆస్వాల్డ్ శాండర్స్ అభిప్రాయపడ్డాడు. “నలువది దినములు, నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా” అనేదానికి ఈ మాటలు రిఫర్ చేసినట్టు కన్పిస్తాయి (మత్తయి 4:2). ఆయన ఆ నలువది దినములు శోధింపబడ్డాడు. ఆ నలువది దినములు గడిచిన మీదట ఆకలిగొన్నాడు. అప్పుడు ప్రాతినిధ్యానికి నిలిచే మూడు పరీక్షలు ఆరంభమయ్యాయి. శాండర్స్ ఈ అంశాన్ని రుజువు చేయలేదు. See J. Oswald Sanders, *The Incomparable Christ* (Chicago: Moody Press, 1952), 58. Donald Guthrie యిలా వ్రాశాడు, “మత్తయి, లూకాలచే ప్రస్తావింపబడిన మూడు శోధనలు అయిపోయినట్టివి కాక, వివరంతో కూడినవైయున్నాయి. వస్తూనే ఉండిన పరీక్షలకు అవి మూడు మార్గాలైయున్నాయి. (Donald Guthrie, *A Shorter Life of Christ* [Grand Rapids, Mich.: Zondervan, 1970], 81.) [3]ఎడారి అనే పదం మాకు అరణ్యము లేక ఎడారి అనేవి క్రొత్త నిబంధనలో వినియోగింపబడిన రీతిలో, సాధారణమైన జన జీవనము లేనిదని భావనయే గాని, కేవలం పనికిరాని యిసుకతిన్నెలని ఆలోచింపనవసరం లేదు (మార్కు 1:35). [4]శాండర్స్, 57. [5]శాండర్స్, 58. [6]ప్రభువు పాపం చేయ నిరాకరించినందున మనం ఎంత కృతజ్ఞత కలిగియుండాలో! [7]ఎర్రటి సూటు వేసికొని, త్రిశూలం చేత ధరించి అపవాది ప్రభువునొద్దకు వచ్చియుండడు. మనం ఎలా

శోధింపబడతామో ప్రభువు వారుకూడా అలాగే శోధింపబడియుండవచ్చు. వ్యక్తిగతమైన తన పరిచర్య ఆరంభింపకముందే ఈ గొప్ప యుద్ధం జరిగింది. అపవాదికి అది కీలక సమయమైయుంది. [8]దాఖలు చేయబడిన ఈ మూడు శోధనలు మనుష్యులకు కలిగే శోధనలవంటివే అయినా, ప్రభువు వాటిని సంపూర్ణంగా జయించాడు. ఈ శోధనలయొక్క గ్రహింపు ప్రతి క్రైస్తవునికి అర్థసహితంగా ఉంటుంది. ప్రభువు పరిపూర్ణుడు పాపరహితుడనే మన గ్రహింపును యిది అధికంగా పెంచుతుంది. ఆయన అవతరించడంలో చేసిన త్యాగాన్ని అభినందించడంలో లోతుగా యిది మనలను నడిపించాలి. ప్రపంచపు చరిత్రలో సాతానుని ఎదుర్కొని వానిని సంపూర్ణంగా ఓడించిన ఒకనిని మనం ఈ శోధనలలో చూస్తాం. [9]శాండర్స్, 58. [10]Everett F. Harrison, *A Short Life of Christ* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1968), 87.

[11]శాండర్స్, 59. [12]మత్తయిలో యిది రెండవ శోధన, లూకాలో యిది మూడవ శోధన. [13]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel* (Cincinnati, Ohio: The Standard Publishing Foundation, n.d.), 96. [14]శాండర్స్, 60. [15]Ibid.